**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.24-05-2013న మధ్యాహ్నము గం.03.30ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1336- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్.ఎస్.సి. బోస్ నగర్, కండ్రిక కళ్యాణ మండపమును 3 సంవత్సరములు కాలము లీజుకు యిచ్చుటకుగాను టెండర్ మరియు బహిరంగ వేలమును ది.30-04-2013న సూపరింటెండెంటు ఇంజనీరు-II గారి ఛాంబరు నందు నిర్వహించబడినది. ఈ టెండరు మరియు బహిరంగ వేలములో ఈ క్రింద పేర్కొనిన పాటదారు బహిరంగ వేలము మరియు సీల్డు టెండరులొ పాల్గొని, లీజు మొత్తమును ఈ క్రింద పేర్కొనిన స్టేట్‌మెంట్‌లో చూపిన మొత్తమును ఆఫర్ చేసియున్నారు.

| వ. నెం. | పాటదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | సీల్డు టెండరు నందు ఆఫర్ చేసిన్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | శ్రీ ఎ.పూర్ణచంద్రరావు | 4,00,000/- | 4,18,969/- | ___ |

పైన తెల్పిన స్టేట్‌మెంటు ప్రకారము శ్రీ ఎ. పూర్ణచంద్రరావు గారు సీల్డు టెండరు నందు వారి ఆఫర్‌ను రూ.4,18,969/-లు ఆఫీసు వారి నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును ఆఫర్‌చేసి యున్నందున ఒక సంవత్సరమునకు రూ.4,18,969/-లు చొప్పున సదరు ఎన్.ఎస్.సి. బోస్ నగర్, కండ్రిక కళ్యాణ మండపమును స్వాధీనపరచిన తేది నుండి 3 సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎన్4-168771/12)

2/1337- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్ సూయజ్ ఫారం నందు పెరిగిన గడ్డిని కోసుకొను నిమిత్తము ప్రదేశమును ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను టెండర్ మరియు బహిరంగ వేలమును ది.30-04-2013న సూపరింటెండెంటు ఇంజనీరు-II గారి ఛాంబరు నందు నిర్వహించబడినది. ఈ టెండరు మరియు బహిరంగ వేలము నందు ఈ క్రింద పేర్కొనిన ఇరువురు పాటదారులు, బహిరంగ వేలము నందు మరియు సీల్డు టెండరులలో పాల్గొని, లీజు మొత్తమును క్రింద పేర్కొనిన స్టేట్‌మెంట్‌లో చూపిన మొత్తమును ఆఫర్ చేసియున్నారు.

| వ. నెం. | పాటదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | సీల్డు టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | శ్రీ కె. తిరుపతి వెంకయ్య | 50,000/- | 52,000/- | **55,000/-** |
| 2 | శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు | 50,000/- | 51,000/- | 54,000/- |

పైన తెల్పిన స్టేట్‌మెంటు ప్రకారము శ్రీ కె.తిరుపతి వెంకయ్యా గారు బహిరంగ వేలము నందు వారి ఆఫర్‌ను రూ.55,000/-లుగా ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును ఆఫర్ చేసియున్నందున సదరు అజిత్‌సింగ్ నగర్ సూయజ్ ఫారం నందు పెరిగిన గడ్డిని కోసుకొను నిమిత్తము ప్రదేశమును స్వాధీనపర్చిన తేది నుండి ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చు విషయమై, తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎన్2-154656/12)

3/1338- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని విశాలాంధ్ర రోడ్డులో గల, బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ నందలి, 'సెల్లార్ పార్కింగ్' ప్రదేశమును ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను టెండర్ మరియు బహిరంగ వేలమును ది.30-04-2013న సూపరింటెండెంటు ఇంజనీరు-II గారి ఛాంబరు నందు నిర్వహించబడినది. ఈ టెండరు మరియు బహిరంగ వేలము నందు ఈ క్రింద పేర్కొనిన ఇరువురు పాటదారులు, బహిరంగ వేలము నందు మరియు సీల్డు టెండరులలో పాల్గొని, లీజు మొత్తమును క్రింద పేర్కొనిన స్టేట్‌మెంట్‌లో చూపిన మొత్తమును ఆఫర్ చేసియున్నారు.

| వ. నెం. | పాటదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | సీల్డు టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | శ్రీ బి.వెంకటేశ్వరరావు | 1,52,000/- | 1,71,999/- | 1,67,000/- |
| 2 | శ్రీ కె.లక్ష్మణరావు | 1,52,000/- | 1,52,000/- | 1,65,000/- |

పైన తెల్పిన స్టేట్‌మెంటు ప్రకారము శ్రీ బి.వెంకటేశ్వరరావు గారు సీల్డు టెండరు నందు వారి ఆఫర్‌ను రూ.1,71,999/-లుగా ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును ఆఫర్ చేసియున్నందున సదరు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్సు నందలి 'సెల్లార్ పార్కింగ్' ప్రదేశమును స్వాధీనపర్చిన తేది నుండి ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చు విషయమై, తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-17457/05)

4/1339- విజయవాడ నగరపాలక సంస్థకు చెందన న్యూ కె.జి.మార్కెట్ సెల్లార్ పార్కింగ్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్ట్ ముగిసినందున ఒక సంవత్సరముపాటు తిరిగి లీజుకు ఇచ్చుటకుగాను బహిరంగ వేలము నోటిఫికేషన్ ది.21-4-2013న ఈనాడు దిన పత్రికలో ప్రచురించడమైనది. సదరు వేలము నోటిఫికేషన్ ప్రకారము ది.29-4-2013 లోపు మొత్తము 9 మంది టెండర్ షెడ్యూల్సు కొనుగోలు చేసియున్నారు. సదరు టెండర్లు పరిశీలించుట మరియు బహిరంగ వేలము నిర్వహించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరు-2, అదనపు కమీషనర్ జనరల్, ఎస్టేట్ ఆఫీసర్స్‌తో టెండర్ కమిటీని వేయడమైనది.

ది.30-4-2013 సదరు సీల్డు టెండర్స్‌ను పరిశీలించి, బహిరంగ వేలము నిర్వహించగా ఈ క్రింద తెలిపిన బిడ్డర్స్ ఆఫీసు వారు నిర్ణయించిన EMD మొత్తమును

చెల్లించి టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసియున్నారు.

| Sl. No. | Name of the Tenderer Sarvasri / Smt. | Upset value fixed by the Office Rs. | Amount offered in Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | **Sri M.Kondala Rao** | 30,23,192/- | **38,00,000/-** | 36,00,000/- | 7,55,800/- |
| 2 | Sri P.Ramesh | 30,23,192/- | 35,00,516/- | 35,80,000/- | 7,55,798/- |
| 3 | Sri R.Balaji | 30,23,192/- | 32,00,000/- | 33,00,000/- | 7,56,800/- |

పై ముగ్గురు పాటదారులలో శ్రీ యం.కొండలరావు సీల్డు టెండర్సు నందు రూ.38,00,000/-లకు మిగిలిన వారిపై హెచ్చు మొత్తమును ఆఫర్ చేసియున్నారు. ఆఫీసువారు నిర్ణయించిన అప్సెట్ వ్యాల్యుపై రూ.7,76,808/-లు అదనముగా వచ్చుట జరిగినది.

కావున న్యూ కె.జి. మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ఫీజు ఒక సంవత్సరమునకు వసూలు చేయుటకు ది.30-4-2013న నిర్వహించిన టెండర్-కం-బహిరంగ వేలములో శ్రీ యం.కొండలరావు గారు సీల్డు టెండరు నందు రూ.38,00,000/-లకు హెచ్చు మొత్తమునకు ఆఫర్ చేసినందున సదరు శ్రీ యం.కొండలరావు గారి టెండర్‌ను ఆమోదించుటపై ఒక నిర్ణయము తీసుకొనుటకు స్థాయీ సంఘము వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N1-151461/11)

5/1340- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని గవర్నరుపేటలో గల యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు సెల్లార్ పార్కింగు ప్రదేశమును ఒక సంవత్సర కాలము లీజుకిచ్చుటకు, టెండరు-కం-బహిరంగ వేలము ది.05-02-2013న ఎస్టేటు ఆఫీసరు i/c గారు నిర్వహించగా, ~~ఈ~~ క్రింద పట్టికలో పేర్కొన్న పాటదారుడు ఒక్కరు మాత్రమే టెండరు దాఖలు పర్చినారు. సదరు టెండరుదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్సెట్ వాల్యూకు మించి హెచ్చు మొత్తమును అఫర్ చేసినారు.

| వ. నెం | పాటదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్సెట్ వాల్యూ రూ. | సీల్డు టెండరు నందు నమోదు చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలము నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | అబ్దుల్ ఖయ్యూం | 45,00,000/- | 45,67,777/- | ఒక్క టెండరు మాత్రమే దాఖలు అయిన కారణంగా ఓపెన్ ఆక్షన్ నిర్వహించబడలేదు. |

శ్రీ అబ్దుల్ ఖయ్యూం దాఖలుపర్చిన టెండరు నందు హెచ్చు మొత్తమును ఆఫర్ చేసినందున, అతని టెండరును ఆమోదించి ఇ.యం.డి రూ.11,25,000/-లు పోను మిగిలిన లీజు మొత్తము రూ.34,42,777/-లు, 7 దినములలో చెల్లించవలసినదిగా ది.06-02-2013న నోటీసు జారీ చేయడమైనది.

సదరు నోటీసు తీసుకున్న తదుపరి శ్రీ అబ్దుల్ ఖయ్యూం రూ.13,75,000/-లను చెల్లించి, మిగిలిన రూ.20,67,777/-లు 2 నెలల్లో చెల్లించుటకు అనుమతి కోరగా అతని అభ్యర్ధన ననుసరించి బ్యాలెన్సు లీజు మొత్తమును మరియు ఆదాయపు పన్నును 50 రోజులలో చెల్లించుటకు గడువు ఇచ్చి స్థాయీ సంఘము వారి దృష్టికి తీసుకొని వచ్చుటకు తగిన కాలవ్యవధిలేనందున స్థాయీ సంఘము వారి ఆమోదమునకు లోబడి ది.27-04-2013న ఉత్తర్వులు ఇచ్చి ది.28-04-2013 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొనుటకు సదరు పాటదారునకు అనుమతి మంజూరు చేసిన చర్యను రాటిఫై చేయవలసినదిగా కోరుతూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ఆమోదించవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-10822/99)

6/1341- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా/సి.యం.ఇవై. గ్రూపులలో సుమారు 3274 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రెయిన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడటమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకుగాను సుమారుగా 3274 వర్కర్లు, 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.333 యం.ఏ., అండ్ యు.డి.(జి2) డిపార్టుమెంటు, తేది: 7-3-2011 మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.75, తేది: 14-6-2011 ననుసరించి కనీస వేతనము రూ.6700/-లు చెల్లించవలసియున్నది. కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ.) మరియు పి.యఫ్. కూడా యజమాని వాటా మరియు గ్రూపుల వాటాతో సహా కలిపి చెల్లించడం జరుగుచున్నది.

సదరు 443 గ్రూపుల యందు విధులు నిర్వహించుచున్న సుమారుగా 3274 వర్కర్లకుగాను నెలకు రూ.2.50 కోట్లు చొప్పున ఒక సంవత్సర కాలమునకుగాను అనగా ది.1-4-2013 నుండి 31-3-2014 వరకు అవసరమగు వ్యయం సుమారుగా రూ.30.00 కోట్లు (ముప్పై కోట్లు), సదరు ఖర్చు నిమిత్తము బడ్జెట్ అంచనాను 2013-2014 సం.ము బడ్జెట్ అంచనాల యందు డ్వాక్వా సిబ్బంది వేతనముల క్రింద రూ.26.00 కోట్ల రూపాయలను మరియు ఇ.యస్.ఐ. మరియు పి.యఫ్. రికవరీల చెల్లింపు నిమిత్తము రూ.8.00 కోట్లను ప్రొవిజన్ క్రింద కూడా చూపబడినదనియూ, కావున సదరు ఒక సంవత్సరము అనగా ది.1-4-2013 నుండి 31-3-2014 వరకు డ్వాక్వా వర్కర్ల యొక్క వేతనముల యొక్క అవసరమగు వ్యయము సుమారుగా రూ.30.00 కోట్లను మంజూరు చేయవలసినదిగా మరియు సదరు 443 గ్రూపులను కొనసాగించుచున్న ఆఫీసు వారు తీసుకొన్న చర్యను క్రమబద్ధము (ratify) చేయవలసినదిగా కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఈ ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.15-40765/2003).

7/1342- శ్రీమతి జి.రాజ్యలక్ష్మి, ది.17-01-2013న గల అర్జీ నందు తన భర్త అయిన శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, వర్కు ఇన్స్పెక్టరు Renal Allograft Receipent వైద్యము నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటరు, విజయవాడ నందు ది.04-10-2012 నుండి ది.08-10-2012 వరకు ఇన్‌పేషంటుగా చికిత్స తీసుకొనుచూ ది.08-10-2012న మరణించినారనియూ, కావున తన భర్త వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.17,580/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.1611/MR/G6/II, తేది:15-04-2013 నందు శ్రీమతి జి.రాజ్యలక్ష్మి, W/o. శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, చనిపోయిన వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.13,459/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.13,459/-లను (పదమూడు వేల నాలుగు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి జి.రాజ్యలక్ష్మి, W/o. శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, చనిపోయిన వర్కు ఇన్స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-102572 / 2013)

8/1343- శ్రీమతి జి.విజయలక్ష్మి, ఫ్యామిలి పెన్షనరు ది.17-10-2012న మరణించినారు. కావున, వారి తల్లి గారి మెడికల్ రియింబర్సుమెంటు బిల్లు వారి కుమారుడైన శ్రీ జి.రామకోటేశ్వర రావు తన అర్జీ నందు తన తల్లి గారికి Metastatic Careinoma of unknown primary" ట్రీట్‌మెంటు నిమిత్తము మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాడేపల్లి, గుంటూరు డిస్ట్రిక్టు నందు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.81,503/-లను శ్రీ జి. రామ కోటేశ్వరరావుకు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis.No.10847(1)/MA-D/13, Dt.13-04-2013 నందు శ్రీమతి జి.విజయలక్ష్మి, ఫ్యామిలీ పెన్షనరు వారి కుమారుడు శ్రీ జి.రామకోటేశ్వర రావుకు చెల్లించవలసిన మొత్తము రూ.77,053/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.77,053/-లను (డెబ్బై ఏడు వేల యాభై మూడు రూపాయలు మాత్రమే) శ్రీమతి జి.విజయలక్ష్మి, ఫ్యామిలీ పెన్షనరు మరణించినందున, వారి కుమారుడు

శ్రీ జి.రామకోటేశ్వర రావుకు మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-153155 / 2012)

9/1344- శ్రీ యస్.దావీదు, వాచ్‌మెన్ వారు ది.18-01-2013న గల అర్జీ నందు వారు "Diagnosis of Unstable Angina" తో భాధపడుతున్నందున టైమ్ హాస్పటల్స్, విజయవాడ నందు ది.21-10-2012 నుండి ది.22-10-2012 వరకు చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.23,018/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.196 / MR / జి.6 / II / 12, తేది.20-04-2013 నందు ఈ క్రింది తెలిపిన విధముగా శ్రీ యస్.దావీదు, వాచ్‌మెన్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.21,528/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.21,528/-లను (ఇర్వై ఒక్క వేల ఐదు వందల యిర్వై ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ యస్.దావీదు, వాచ్‌మెన్‌కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C2-102810/2013)

10/1345- శ్రీమతి కె.మాధవి, టైపిస్ట్ ది.06-03-2013న గల అర్జీ నందు వారి భర్త శ్రీ బొబ్బా నరేంద్ర కుమార్ "Acute Infarcts in right Cerebellar Pedencle, Pns and Mid Brain" ట్రీట్‌మెంటు నిమిత్తము యస్.వి.ఆర్. న్యూరో ఆసుపత్రి, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా చేరి ది.28-01-2013 నుండి ది.08-02-2013 వరకు ట్రీట్‌మెంటు చేయించుకున్నారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,28,767/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారి యొక్క లేఖ L.Dis.No.12627(1)/MA-B/2013, Dt.10-05-2013 నందు శ్రీమతి కె.మాధవి, టైపిస్ట్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005; జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006; జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007; జి.వో.యం.యస్. నెం.397, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.14-11-2008ల ననుసరించి సిపార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.1,00,000/-లను (లక్ష రూపాయలు మాత్రమే) వారి భర్త గారికి మెడికల్‌గా ఖర్చు చేసిన మొత్తమును మెడికల్

రియింబర్సుమెంటు క్రింద శ్రీమతి కె.మాధవి, టైపిస్ట్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-112208 / 2013)

11/1346- శ్రీ పి.యల్.యన్.యస్. మూర్తి, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారు తీవ్రమైన అనారోగ్య కారణముగా ఉషా ముళ్లపూడి కార్డియాక్ సెంటర్, హైదరాబాద్ నందు ది.31-12-2012 నుండి ది.21-01-2013 వరకు చికిత్స పొందుట వలన తనకు రూ.1,91,022/-లు ఖర్చు అయినదనియు, సదరు మొత్తమును తనకు రియంబర్స్‌మెంటుగా మంజూరు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత మెడికల్ బిల్లులు దాఖలు చేసినారు, సదరు బిల్లులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారికి స్క్రుటినీ నిమిత్తం పంపగా, వారి ఉత్తర్వుల ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం.11703(1) మరియు (2) MA-C/2013, ది.23-04-2013 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,80,722/-లు (రూ.1,71,535 + 9,187) గా నిర్ణయించి సిఫార్సు చేయడమైనది.

కావున, సదరు మొత్తము రూ.1,80,722/-లు శ్రీ పి.యల్.యన్.యస్. మూర్తి, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టర్ గారికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి.ఎఫ్.3-109466/2013).

12/1347- ది.31-12-2012న రిటైరు అయిన శ్రీమతి పుట్ల నరసమ్మ, పి.హెచ్. వర్కర్ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.ఎస్.ఏ.004184/P2/29/2012-13, తేది:16.04.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.5,329/-లు చొప్పున ది.01-01-2013 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.2,60,111/-లు ఒకే మొత్తముగాను,

కావున, రెండు అంశములలో సదరు ఫింఛను లాభములను శ్రీమతి పుట్ల నరసమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-114629 / 2013)

13/1348- శ్రీ ఎన్.వి.నారాయణ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, పి.పి.ఓ. నెం.3050కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004122/P2/1434/2012-2013, తేది:22.03.2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిపార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.3,33,501/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,300/-ల నుండి నెలకు రూ.3,320/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,980/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ ఎన్.వి.నారాయణ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.11-135772 / 2012)

14/1349- శ్రీ జి. కృష్ణారావు, రిటైర్డు ఫౌంటెన్ క్లీనరు, పి.పి.ఓ. నెం.3038కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004127/P2/1433/2012-2013, తేది:19.03.2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.3,08,750/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.7,850/-ల నుండి నెలకు రూ.3,140/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,710/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ జి. కృష్ణా రావు, రిటైర్డు ఫౌంటెన్ క్లీనరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.11-138475 / 2012)

15/1350- శ్రీ ఎ. యలమందయ్య, రిటైర్డు గార్డినరు, పి.పి.ఓ. నెం.3041కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004116/P2/1435/2012-2013, తేది:22.03.2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.2,09,931/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.5,485/-ల నుండి నెలకు రూ.2,135/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.3,350/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ ఎ. యలమందయ్య, రిటైర్డు గార్డినరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.11-122964 / 2012)

16/1351- ది.24.02.2012న చనిపోయిన శ్రీమతి జి.కాళికాంబ, మరణించిన జూనియర్ అసిస్టెంట్ భర్త: శ్రీ జె.వెంకటేశ్వర రావు కు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004190/P2/51/2012-13, తేది:25.04.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.2,32,023/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.7,430/-లు చొప్పున ది.25.02.2012 నుండి ది.24.02.2019 వరకు ఆ తదుపరి ది.25.02.2019 నుండి రూ.4,458/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీ జె. వెంకటేశ్వర రావు (F.P.) కు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-131101/ 2012)

17/1352- ది.03.12.2010న చనిపోయిన శ్రీ బి. ఏసోబు, మరణించిన క్లీనరు భార్య: శ్రీమతి బి.సుశీలకు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004186/P2/28/2012-13, తేది:17.04.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.2,29,639/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.6,455/-లు చొప్పున ది.04.12.2010 నుండి ది.03.12.2017 వరకు ఆ తదుపరి ది.04.12.2017 నుండి రూ.3,873/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి బి. సుశీల, భర్త: లేటు బి. ఏసోబు, మరణించిన క్లీనరుకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-135995/ 2012)

18/1353- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.30-04-2013తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

19/1354- శ్రీయు.జ్ఞానానందం, రిటైర్డ్ వాచ్‌మెన్ నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.20-09-2012 నుండి ది.05-10-2012 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CAD-recent Anterior Wall Non Q Myocardial Infarction, Mild LV Dys Function"కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,89,129.95/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.13455(1)/MA-D/2013, dt.05-05-2013 నందు శ్రీయు.జ్ఞానానందం, రిటైర్డ్ వాచ్‌మెన్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,83,329/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,83,329/-లను (ఒక లక్ష ఎనభై మూడువేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయు.జ్ఞానానందం, రిటైర్డ్ వాచ్‌మెన్, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-112692/2013)

20/1355- శ్రీ వై.రామచంద్రరావు, పెన్షనరు తన అర్జీ నందు వారి భార్య అయిన శ్రీమతి వై.మైత్రేయి గారికి ది.30-04-2011 నుండి ది.05-05-2011 వరకు Missing teeth replacement with units fixed ceramic bridge ట్రీట్‌మెంటు నిమిత్తము ఆపిల్ డెంటల్ కేర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.9,100/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc No. 2688(A)/G6/II, Dt.09-11 నందు శ్రీ వై.రామచంద్రరావు, పెన్షనరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.9,100/-ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.9,100/-లను (తొమ్మిది వేల వంద రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ వై.రామచంద్రరావు, పెన్షనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-121891/2011).

21/1356- ది.29-12.2009న చనిపోయిన శ్రీ టి. విష్ణు ప్రసాద్, క్లీనరు భార్య: శ్రీమతి టి.రమాదేవి, భర్త: లేటు టి.వి.ప్రసాద్‌కు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004189/P2/36/2012-13, తేది:20.04.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.60,075/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.3,338/-లు చొప్పున ది.30.12.2009 నుండి ది.31-1-2010 వరకు మరియు ది.01-02-2010 నుండి రూ.6,095/-లు చొప్పున ది.29-02-2016 వరకు ఆ తదుపరి ది.30-12-2016 నుండి రూ.3,657/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి టి. రమాదేవి, భర్త: లేటు టి.వి.ప్రసాద్‌కు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-119874/ 2011)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

# పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి. రామ్‌గోపాల్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
సూపరింటెండెంటు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.24-05-2013న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

## ది.24-05-2013న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/1336 నుండి 17/1352 వరకు | ఆమోదించడమైనది. |
| 18/1353 | రికార్డు చేయడమైనది. |
| 19/1354 నుండి 21/1356 వరకు | ఆమోదించడమైనది. |

సం./- టి. రామ్‌గోపాల్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
సూపరింటెండెంటు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా. బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ తరపున,
విజయవాడ నగరపాలక సంస్థ.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
**Annexure to item No.18/1353 In Agenda**
**STATEMENT OF RECEIPT AND EXPENDITURE FOR GENERAL AND EDUCATION FUNDS Etc.,**
**FROM 01-04-2013 TO 30-04-2013**

| Particulars | Opening Balance as on dt.01-04-2013 | Income | Total | Expenditure | Closing Balance dt. 30-04-2013 |
|---|---|---|---|---|---|
| | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) |
| **1)General Fund** | | | | | |
| a) General Funds | 6,12,43,474 | 9,01,19,181 | 15,13,62,655 | 13,24,31,513 | 1,89,31,142 |
| b) P.F.Account | 15,25,151 | 0 | 15,25,151 | 0 | 15,25,151 |
| c) Escrow Account - UBI | 10,806 | 0 | 10,806 | 0 | 10,806 |
| d) Escrow Account - HUDCO | 9,74,38,646 | 0 | 9,74,38,646 | 0 | 9,74,38,646 |
| 2)12th Finance Commission | 14,65,436 | 0 | 14,65,436 | 5,69,084 | 8,96,352 |
| 3)13th Finance Commission | 6,68,01,897 | 0 | 6,68,01,897 | 98,99,561 | 5,69,02,336 |
| 4)JAKKAMPUDI LAY-OUT | 6,40,225 | 0 | 6,40,225 | 0 | 6,40,225 |
| 5)J.N.N.U.R.M | 6,25,47,121 | 3,11,37,715 | 9,36,84,836 | 2,78,07,838 | 6,58,76,998 |
| **6)Other Funds** | 0 | 0 | 0 | 0 | 0 |
| a) Education Funds | 2,30,80,884 | 2,39,70,774 | 4,70,51,658 | 2,25,84,987 | 2,44,66,671 |
| b) ILCS Funds | 8,50,945 | 0 | 8,50,945 | 0 | 8,50,945 |
| c) M.P.Grant Funds | 6,33,191 | 1,00,000 | 7,33,191 | 0 | 7,33,191 |
| d) SJSRY Funds | 21,87,351 | 0 | 21,87,351 | 1,40,400 | 20,46,951 |
| e) Pavalavaddi | 1,52,00,044 | 0 | 1,52,00,044 | 0 | 1,52,00,044 |
| f) Baalika Samvruddhi Yojana | 67,750 | 0 | 67,750 | 0 | 67,750 |
| g) RAJEEV PALLEBATA | 15,79,405 | 0 | 15,79,405 | 0 | 15,79,405 |
| h) RAY | 2,96,172 | 0 | 2,96,172 | 0 | 2,96,172 |
| i) ACDP | 12,87,990 | 63,38,500 | 76,26,490 | 52,46,714 | 23,79,776 |
| **Total** | **33,68,56,488** | **15,16,66,170** | **48,85,22,658** | **19,86,80,097** | **28,98,42,561** |

**STATEMENT SHOWING RECEIPTS AND PAYMENTS**
**FROM 01-04-2013 TO 30-04-2013**

| | |
|---|---|
| **RECEIPTS :** | Rs. |
| Taxes | 3,92,81,429 |
| Non-Taxes | 5,08,37,752 |
| **Total :** | **9,01,19,181** |
| | |
| | |
| **Expenditure** : | |
| **Establishment** | |
| Employees salaries | 5,52,12,646 |
| Time Scale NMRs salaries | 15,96,538 |
| Pension Expenditure | 2,42,47,116 |
| Retd.Employees Earned Leave | 18,27,893 |
| Employees Service Recoveries | 48,19,626 |
| **Administration and O&M Charges** | |
| DWCUA Groups wages | 1,67,23,471 |
| Contract Employees wages | 15,20,297 |
| Vehicles Hire charges | 11,77,688 |
| Oil bills | 14,02,807 |
| Phone bills | 3,54,353 |
| Health Section bills | 3,74,702 |
| Vehicles Depot bills | 16,63,575 |
| News Paper bills | 9,156 |
| Contract Labour bills | 43,21,083 |
| Engineering Section 'C' bills | 34,65,389 |
| P.R.O Section Bills | 2,797 |
| Stationery bills | 1,425 |
| School contingent bills | 5,70,217 |
| APSPDC development charges | 4,41,760 |
| Horticulture Section bills | 4,64,400 |
| VOICE bills | 91,844 |
| Legal Charges | 3,02,000 |
| Consultency charges | 50,000 |
| Town Planning Section Bill | 11,07,192 |
| I.T. | 3,87,723 |
| VAT bills | 2,90,547 |
| Labour Cess | 37,567 |
| Q.C.charges | 13,890 |
| Transfer of Funds | 11,26,440 |
| Contractors work bills | 71,31,979 |
| FSD & EMD | 1,59,053 |
| Medical Reimbursement Bills | 15,36,339 |
| **Total** | **13,24,31,513** |

Sd./- M.V.Prasad,
Examiner of Accounts,
Municipal Corporation, Vijayawada.

// True Copy //

Secretary i/c,
Municipal Corporation, Vijayawada.